క్లుప్తంగా

పారదర్శకంగా ఈవీఎం, వీవీ ప్యాట్స్ కమిషనింగ్



ప్రత్తిపాడులో ఈవీఎం, వీవీ ప్యాట్స్ కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నివాస్

ప్రత్తిపాడు: జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో అత్యంత పారదర్శకంగా ఈవీఎం యూనిట్లలో బ్యాలెట్ పత్రాలు జోడించే ప్రక్రియ జరుగుతోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. స్థానిక మినర్వా విద్యా సంస్థల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈవీఎం, వీవీ ప్యాట్స్ కమిషనింగ్ ప్రక్రియను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆదివారం నుంచి ఈవీఎం, వీవీ ప్యాట్స్ కమిషనింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈవీఎం యూనిట్‌కు బ్యాలెట్ పత్రాన్ని అనుసంధానం చేస్తారన్నారు. తొలుత స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిమిత్తం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రత్తిపాడు ఈఆర్వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ పరిశీలన

తుని: స్థాని రాజా కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ పరిశీలించారు. ఫెసిలిటేషన్ సెంటర్లో వసతులు, పోలింగ్ జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో విధిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో తుని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.రామలక్ష్మి పాల్గొన్నారు.

శంఖవరంలో కేంద్ర పోలీసు బలగాల కవాతు

శంఖవరం: ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామమైన శంఖవరంలో ఆదివారం కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రత్తిపాడు సీఐ శేఖర్ బాబు, అన్నవరం ఎస్సై కిషోర్ బాబు ఆధ్వర్యంలో కేంద్రబలగాలు, పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధమన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండో రోజు 335 మంది ఓటింగ్

ప్రత్తిపాడు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా రెండోరోజు ఆదివారం 335 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, అదర్ పోలింగ్ ఆఫీసర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఏలేశ్వరం మండలంలోని 161 మంది, ప్రత్తిపాడు మండలంలోని 110 మంది, రౌతులపూడి మండలంలోని 28 మంది, శంఖవరం మండలంలోని 34 మంది, అత్యవసర విభాగానికి చెందిన ఇద్దరు వెరసి 335 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ సీహెచ్ విద్యాపతి తెలిపారు. కాగా నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాలకు చెందిన అంగవైకల్యం కలిగిన 63 మంది, 85 ఏళ్ల పైబడిన వారు 39 మంది హోం ఓటింగ్ ప్రక్రియలో ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆయన వివరించారు.

చర్చిల్లో వరుపుల రాజబాబు ప్రార్థనలు



ఏలేశ్వరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న వరుపుల రాజబాబు

ఏలేశ్వరం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించాలని కోరుతూ పట్టణంలోని పలు చర్చిల్లో ఆదివారం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు తనయుడు రాజబాబు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని కులాలు, మతాలకు సమన్యాయం జరిగిందన్నారు. సీఎం జగన్ పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. సీఎం జగన్ మళ్లీ అధికారం చేపడితే పేదలకు మేలు జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాలంటే సీఎం జగన్‌కు మళ్లీ పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సామంతుల సూర్యకుమార్, శిడగం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చక్కగా తీర్చిదిద్దబడి



నాడు: పంట కాలువలో ప్లేట్లు శుభ్రం చేసుకుంటున్న కోటనందూరు హైస్కూలు విద్యార్థులు



నేడు: అద్భుతంగా తీర్చిదిద్దిన కోటనందూరు హైస్కూల్ భవనం



నాడు: శిథిలావస్థలో ఉన్న భీమవరపుకోట హైస్కూల్



నేడు: సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన భీమవరపుకోట హైస్కూల్

- విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు
- నియోజకవర్గంలో రూ.100 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- స్కూళ్లలో ఆహ్లాదకర వాతావరణం, మౌలిక వసతుల కల్పన

కోటనందూరు: విద్యావ్యవస్థలో గత ఐదేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేసింది. బోధనా విధానంతో పాటు మౌలిక వసతుల కల్పనలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఫలితంగా చెట్ల కింద కూర్చొని చదవడం, ఆరుబయట కాలకృత్యాలు తీర్చుకోవడం, పంటకాలువల్లో ప్లేట్లు శుభ్రపరుచుకోవడం వంటి దయనీయ పరిస్థితులకు చరమగీతం పాడారు. తల్లిదండ్రులకు పైగా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్నామనే భావనను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కల్పించారు. ప్రస్తుతం పల్లెల్లో సర్కారీ స్కూళ్లు ఆహ్లాదకరమైన వాతావరణంలో సకల సౌకర్యాలతో కళకళలాడుతున్నాయి.

250 పాఠశాలల అభివృద్ధి

తుని నియోజకవర్గంలో కోటనందూరు, తుని, తొండంగి మండలాల్లోని 250 ప్రభుత్వోన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక, కేజీబీవీ పాఠశాలలను రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేసి అభివృద్ధి చేశారు. అవసరానికి మించి తరగతి గదులు, గోడలపై ఆసక్తి కలిగించే బొమ్మలు, తెలుగు, ఇంగ్లిషు అక్షరాలతో పాటు విశాల క్రీడా ప్రాంగణాలు, ప్రహరీలను ఏర్పాటు చేసి పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గతంలో పాఠశాలలకు ప్రహరీలు లేకపోవడంతో స్కూళ్ల ఆవరణలో పందులు, కుక్కలు, మూగజీవాలు సంచరిస్తూ ఉండేవి. ప్రస్తుత ప్రభుత్వం చొరవతో గత పరిస్థితులన్నీ కనుమరుగైపోయాయి. విద్యార్థులు తరగతి గదిలో దర్జాగా ఫ్యాన్ల కింద కూర్చొని ఆహ్లాదకర వాతావరణంలో పాఠాలు నేర్చుకుంటున్నారు. ఆర్వో ప్లాంట్లలో మంచి నీటిని తాగుతూ కార్పొరేట్ టాయిలెట్లలో కాలకృత్యాలు తీర్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రభుత్వ పాఠశాలలు బాగున్నాయి



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయి. పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, పాఠశాల ఆవరణ, పుస్తకాలు, అమ్మఒడి వంటి సౌకర్యాలతో విద్యార్థులు చక్కగా చదువుకుంటున్నారు. ప్రభుత్వ విద్య పేదలకు వరంగా మారింది. ప్రస్తుత విద్యావ్యవస్థ విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఇస్తోంది.

– పసగడుగుల లక్ష్మి, విద్యార్థిని తల్లి, పాతకొట్టాం

చరిత్రలో గుర్తుండిపోయేలా మార్పులు



గతంలో అరకొర వసతులుండే ప్రభుత్వ పాఠశాలలంటే ప్రజలకు చిన్నచూపు ఉండేది. అలాంటి ప్రభుత్వ విద్యావ్యవస్థలో సీఎం జగన్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. ఇప్పుడు ప్రభుత్వ బడులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలతో కళకళలాడుతున్నాయి. వసతులు కల్పనతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ పరిణామం విద్యార్థుల ఉత్తమ భవిష్యత్‌కు నాంది.

– లెక్కల స్వామినాయుడు, రిటైర్డు ఎంఈఓ, కోటనందూరు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి



ఏలేశ్వరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల సుబ్బారావు

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు
- ఏలేశ్వరంలో ఎన్నికల ప్రచారం

ఏలేశ్వరం: కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని ఆ పార్టీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోరారు. పట్టణ పరిధిలోని 7, 9 వార్డుల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్నివర్గాల ప్రజల మద్దతు ఉన్న సీఎం జగన్ మళ్లీ గద్దె నెక్కడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పైల సుభాష్‌చంద్రబోస్, వాగు బలరామ్, సామంతుల సూర్యకుమార్, శిడగం వెంకటేశ్వరరావు, తొండారపు రాంబాబు, సతివాడ రాజేశ్వరరావు, దాకమర్రి లోవరాజు, పైల అయ్యప్ప, దిలబర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకే ఆదర్శం జగన్ పాలన

ప్రత్తిపాడు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాజకీయాలకే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని ఉత్తరకంచిలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గుడాల రామకృష్ణ, పార్టీ జేడీఎస్ మండల ఇన్‌చార్జి గొల్లపల్లి దొరబాబు, ఎంపీటీసీ ఉమ్మిడి తాతీలు, పార్టీ నాయకులు బొద్దు చిన్న, పొన్నగంటి శివ, ఉమ్మిడి జిమ్మీ, గుడాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులతో మంత్రి దాడిశెట్టి రాజా

తుని: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని మండలం ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం తుని పట్టణంలోని 2, 3, 4 వార్డులకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేశారు. టీడీపీ నేత సాకా లోవరాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి మంత్రి రాజా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ పాలన, మంత్రి రాజా నాయకత్వానికి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో రాజా విజయం కృషి చేస్తామని వారు తెలిపారు. గాంధీనగ్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో 50 కుటుంబాలు చేరిక

ఏలేశ్వరం: పట్టణ పరిధిలోని క్వారీ ప్రాంతానికి చెందిన సుమారు 50 కుటుంబాలు ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరాయి. వీరికి లింగంపర్తిలో వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. సీఎం జగన్‌కు అధికారం అప్పగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పైల సుభాష్‌చంద్రబోస్, శిడగం వెంకటేశ్వరరావు, తొండారపు రాంబాబు, సతివాడ రాజేశ్వరరావు, వాగు బలరామ్, మలకల వేణు తదితరులు పాల్గొన్నారు.



లింగంపర్తిలో పార్టీలో చేరిన వారితో వరుపుల సుబ్బారావు

పార్టీలో చేరిన యూత్

తుని: స్థానిక కొండవారిపేటకు చెందిన బీజేఆర్ యూత్, ఫ్యామిలీ స్టార్స్ యూత్ సభ్యులు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి తుని మండలం ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో మంత్రి దాడిశెట్టి రాజా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి రాజా నాయకత్వ లక్షణాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో దల్లి అమర్నాథ్, గంపల గంగాధర్, అరుగుల రమేశ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌లో నాగబాబు ప్రతిభ



సామర్లకోట: పట్టణానికి చెందిన యాతం నాగబాబు జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో విశేష ప్రతిభ కనబర్చారు. మహారాష్ట్రలోని ముంబై సౌమ్య విద్యా విహార్ స్పోర్ట్స్ స్టేడియంలో గత నెల 28న జరిగిన మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో నాగబాబు పాల్గొన్నారు. 800 మీటర్ల రన్నింగ్‌లో వెండి, 400 మీటర్ల రిలేలో బంగారు, 100 మీటర్ల రిలేలో బంగారు పతకాలను సాధించారు. 55 ఏళ్ల విభాగం పరుగు పందెంలో ప్రతిభ చూపిన నాగబాబును ఆదివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ జె రామారావు స్వగృహంలో కమిషనర్, తహసీల్దార్ జె.శ్రీనివాసు, ఎంపీడీఓ ఎస్వీ శ్యామ్‌సుందర్ అభినందించారు. ఇప్పటి వరకు 66 పతకాలు సాధించి మాస్టర్ అథ్లెటిక్స్‌లో రికార్డు సృష్టించినట్టు వారు విలేకర్లకు తెలిపారు.

వైఎస్సార్ సీపీ విజయం తథ్యం

- ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

కిర్లంపూడి: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం తథ్యమని ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం అన్నారు. మండలంలోని పాలెం, సోమరాయణంపేట, గోనేడ గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పథకాల రూపంలో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తోట నరసింహానికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. గ్రామాల అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సంక్షేమ పథకాలు అమలు సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో తాను మంత్రి, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ, మండల సచివాలయాల కన్వీనర్ జోకా శ్రీను, పలెకల గంగరాజు, దువ్వా కృష్ణమూర్తి, గోలి సూరిబాబు, అడబాల సుబ్బారాయుడు, అదారి రాజుబాబు, అదారి వీరబాబు, రాపేటి శ్రీను, సరిసే కృష్ణ, సరిసే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



గోనేడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట నరసింహం

ప్రజా సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు రాంజీ
- మల్లవరంలో ఎన్నికల ప్రచారం

గోకవరం: ప్రజా సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం కుమారుడు తోట రాంజీ అన్నారు. మండలంలోని మల్లవరంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తన తండ్రి తోట నరసింహాన్ని జగ్గంపేట ఎమ్మెల్యేగా, చలమలశెట్టి సునీల్‌ను కాకినాడ ఎంపీగా గెలిపించాలని కోరారు.

కొత్తపల్లిలో జోరుగా ప్రచారం

గోకవరం: మండలంలోని కొత్తపల్లిలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గ్రామంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం కుమారుడు తోట రాంజీ ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చింతలపూడి రమేష్‌బాబు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని కోరారు.



కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తోట రాంజీ



జగ్గంపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట శ్రీనిధి, ప్రసూన

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పేదలకు మేలు

జగ్గంపేట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పేదలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం కుమార్తె ప్రసూన, కోడలు తోట శ్రీనిధి అన్నారు. జగ్గంపేటలో ఆదివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక శెట్టిబలిజపేట, గోపాల్ నగర్, సంఘం ఆఫీస్ వీధి, మర్రిమొక్క వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహాన్ని గెలిపించాలని కోరారు. గ్రామ ఉప సర్పంచ్ బండారు రాజా, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షులు గఫూర్, ఎంపీటీసీ సభ్యుడు చిట్టిమాని సత్యనారాయణ, పార్టీ నేతలు తులా రాము, రామకుర్తి జగాల్, కరుటూరి రాజా, ఎస్సీ సెల్ నాయకులు వీధి శ్రీనివాస్, జల్లి ప్రవీణ్‌కుమార్, పడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మల్లిక్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

తుని రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే ప్రజలకు అంతా మంచే జరుగుతుందని, సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు దాడిశెట్టి శంకర్ మల్లిక్ అన్నారు. తుని మండలం రేఖవానిపాలెం, దొండవాక, రాపాక గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి తుని ఎమ్మెల్యేగా తన తండ్రి దాడిశెట్టి రాజాను, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని కోరారు.



రేఖవానిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి రాజా తనయుడు శంకర్ మల్లిక్

కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జ్ సకురు నాగేంద్ర నెహ్రూ, మాజీ ఎంపీపీ పోల్నాటి శేషగిరిరావు, తాండవ షుగర్స్ మాజీ చైర్మన్ నాగం దొరబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు డబ్బూరి నాగశివ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు, మండల మాజీ అధ్యక్షుడు పోతల రమణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కత్తిపూడిలో ఎన్నికల ప్రచారం



కత్తిపూడిలో ఎన్నికల ప్రసారం చేస్తున్న ఎంపీపీ పర్వత రాజబాబు

శంఖవరం: రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎంపీపీ పర్వత రాజబాబు అన్నారు. కత్తిపూడిలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా సుబ్బారావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గౌతు స్వామి, గాబు గంగ, గాబు కష్ణ, గౌతు వాసు, అర్జబాబు, ఎంపీటీసీ సత్య ప్రసాద్, బాబులు, పి.సతీష్ పాల్గొన్నారు.

ఫ్యానుకు ఓటేసి ప్రతిపక్షాలను తరిమేద్దాం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు తనయుడు రాజబాబు
- పెదశంకర్లపూడిలో ఎన్నికల ప్రచారం

ప్రత్తిపాడు: ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రతిపక్షాలను తరిమి కొడదామని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు తనయుడు రాజబాబు పిలుపునిచ్చారు. మండలంలోని పెదశంకర్లపూడిలో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన తండ్రి వరుపుల సుబ్బారావును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు దళే చిట్టిబాబు, సొసైటీ చైర్మన్ దళే హరిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు ఏలేటి శ్రీను, గోకాడ చిన్నయ్య, కాళ్ల దాసు, సూరంపూడి గణేష్, దళే నాని పాల్గొన్నారు.



పెదశంకర్లపూడిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల సుబ్బారావు తనయుడు రాజబాబు

ఒమ్మంగిలో ఊర్మిళాదేవి ఎన్నికల ప్రచారం

ప్రత్తిపాడు రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు వచ్చే ఎన్నికల్లో మళ్లీ పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోడలు ఊర్మిళాదేవి కోరారు. మండలంలోని ఒమ్మంగిలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ రామిశెట్టి బుల్లి రామకృష్ణ, ఇతర నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.